


**విశ్వశ్రీసభ వాటికను అధికారిక గీతం, పీఠకాపరి ఉడుమల బాలగారి తెలుగు అనువాదం, సంగీతం శ్రీనల్ల ప్రణీల్, సమర్పణ పూజ్య తాటికొండ జోసెఫ్**

**జూబిలి గీతం**

**పల్లవి:**
**మండుచున్నది నా నిరీక్షణ ఒక జ్వాలయై-క్రీస్తు జ్యోతియై**
**ఎగసిపడెను నా గుండె సవ్వడి ఒక గీతమై-సంగీతమై**
**అనంత జీవనాధారం నీవేగా**
**జీవిత బాటలో నా నమ్మకం నీవేగా**

**1.** దేశదేశం ఊరువాడ జాతులన్ని
దర్శించును దివ్యకాంతిని దైవవాక్కులో
చెల్లాచెదరై బెదిరిపోయిన బిడ్డలు
కనుగొందురు తమ ఇంటిని నీ తనయునిలో “మండుచున్నది”

**2.** మృదువైన ప్రభుదవు సహనశీలుడవు
ప్రాత:కాల వెలుగై ఆదరించు అందరిని
మలచెను భూపరముల నూతన సృష్టిగా
విడుదల చేయు పవిత్రాత్మ శక్తితో “మండుచున్నది”

**3.** కన్నులెత్తి చూచెదం చల్లగాలి వీచగా
జనియించే మన దైవం కాలగమనంలో
తనయుడె మానవుడై అవతరించె అందరికై
కనుగొందుము సత్యమార్గం క్రీస్తేనని-క్రీస్తేనని “మండుచున్నది”